https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 7
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
గురువారం / జనవరి 26 / 2023
https://vijayamdaily.com





# వైభవంగా రామభక్తుడి జయంతి ఉత్సవాలు

## హాజరైన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, కలెక్టర్ వి.పి.గౌతమ్

## అత్యంత వైభోపేతంగా ఉత్సవాలు

## భక్తరామదాసు నివాసాన్ని అభివృద్ధి చేస్తామన్న ఎమ్మెల్యే

**(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్):** నేలకొండపల్లి మండలకేంద్రం లోని శ్రీరాముడి దాసుడైన భక్తరామదాసు కంచర్ల గోపన్న ధ్యానమందిరంను అభివద్ధి చేస్తామని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హామినిచ్చారు. శ్రీరాముని అపర భక్త గ్రేసరుడు భక్త రామదాసు జయంతి ఉత్సవాలు తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా పాలనా యంత్రాంగం, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం, స్థానిక భక్తరామదాసు కళాపీఠం ఆధ్వర్యంలో నేలకొండపల్లి లో స్థానిక రామదాసు ధ్యాన మందిరంలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ధ్యాన మందిరంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం వేద పండితులచే చేపట్టిన ప్రత్యేక పూజా

- మిగతా 2లో



# ఖమ్మం సీపీగా సురేష్ కుమార్

- బదిలీపై వెళ్లనున్న విష్ణు ఎస్.వారియర్
- ఖమ్మంలో అడిషనల్ ఎస్పీగా పనిచేసిన సురేష్ కుమార్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** ఖమ్మం పోలీస్ కమీషనర్‌గా కొల్లు సురేష్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల సమయం అసన్నమవుతున్న సందర్భంలో తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీలు

- మిగతా 2లో



# మంత్రి కేటీఆర్‌ను కలిసిన మంత్రి పువ్వాడ అజయ్

- దావోస్ పర్యటన విజయవంతం కావడం పట్ల శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడ
- ఖమ్మం బహిరంగ సభ సక్సెస్ కావడంతో పువ్వాడ ను అభినందించిన కేటీఆర్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గారి వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో భాగంగా దావోస్ పర్యటన లో తెలంగాణ రాష్ట్రానికి 21000 కోట్ల పెట్టుబడులు వచ్చిన సందర్భంగా వారిని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి

- మిగతా 2లో



# ఖమ్మం సభ సక్సెస్ ఒక చరిత్ర

- హరీష్ రావు అవిశ్రాంత కృషితోనే ఖమ్మం సభ సక్సెస్
- మంత్రి హరీష్ రావుకి ఎంపీ నామ అభినందనలు
- పండుగ నాడు కూడా ఆయన ప్రజల మధ్యలోనే ఉన్నారు అంటూ కితాబు
- సభ ముగిసేంత వరకు ఎవ్వరినీ నిద్రపోనివ్వలేదు
- సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఊరూ వాడ కదలింది

**ఖమ్మంప్రతినిది-విజయంన్యూస్:** ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ అవిర్భవ బహిరంగ సభ ఓ చరిత్ర అని పార్లమెంటరీ పార్టీ నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు కొనియాడారు. అందరి సమన్వయం, సహకారంతో చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో మహాద్భుతంగా అందర్నీ అబ్బురపర్చేలా ఖమ్మంలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను అత్యంత ఘనంగా నిర్వహించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అభినందించారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యయన పర్యటన ముగించుకుని బుధవారం నాడు హైదరాబాద్ చేరుకున్న ఎంపీ నామ వెంటనే మంత్రి

- మిగతా 2లో







# వైభవంగా రామభక్తుడి జయంతి ఉత్సవాలు





**(మొదటి పేజీ తరువాయి)**
కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. భక్త రామదాసు విగ్రహంపై నిర్మించిన మండవ గోపురంపై కలశం ప్రతిష్ట, సంప్రోక్షణ, తీర్థ ప్రసాదాలు, మాలాధారణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భక్త రామదాసు జన్మ క్షేత్రంలో ప్రతి సంవత్సరం జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆడిటోరియం నిర్మాణ పనులు నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి హామీ నిధులు రూ. 10 కోట్లలో ఆధునికీకరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. 3 రోజులపాటు ఉత్సవాలు ఘనంగా జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంపౌండ్ వాల్, ఫ్లోరింగ్ తదితర పనులు రూ. 75 లధ్యాన మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముని అపర భక్తాగ్రేసరుడైన భక్తరామదాసు చరిత్రను రానున్న తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ విస్తతంగా ప్రచారం చేయాలన్నారు. ధ్యాన మందిరంలో జరుగుతున్న ఆలయ ఆధునీకరణ పనులు సైతం నత్తనడకన సాగుతుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, శీలం వెంకటలక్ష్మి, దోసపాటి కల్పన, స్థానిక శ్రీ భక్త రామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షులు సాదు రాధాకృష్ణమూర్తి, మందిరం పూజారి రమేష్, సంగీత అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కేటీఆర్‌ను కలిసిన మంత్రి పువ్వాడ అజయ్

**(మొదటి పేజీ తరువాయి)**
పువ్వాడ అజయ్ గారు బి.ఆర్.కె భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో భారీ జన సమీకరణతో బిఆర్ఎస్ పార్టీ తొలి బహిరంగ సభ ఖమ్మంలో విజయవంతమైన సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మంత్రి అజయ్ కుమార్ గారి అన్న కుమారుడు పువ్వాడ నరేన్ వివాహ రిసెప్షన్ ఫిబ్రవరి 10వ తేదీన ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో వారికి ఆహ్వాన పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.

# ఖమ్మం సభ సక్సెస్ ఒక చరిత్ర

**(మొదటి పేజీ తరువాయి)**
హరీష్ రావు నివాసానికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాలతో హరీష్ రావు ఖమ్మం చేరుకుని సభ ముగిసేంత వరకు ఖమ్మం జిల్లా ప్రజల మధ్యలోనే ఉంటూ సభ విజయవంతానికి దగ్గరుండి ఏర్పాట్లు చేశారని అన్నారు. పండుగ రోజుల్లో కూడా ఆయన ఖమ్మంలోనే మకాం వేసి సభ ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పర్యటించి, నాయకులందర్నీ ఏక తాటి పైకి తీసుకొచ్చి జన సమీకరణ చేయించి ఊహించిన దానికంటే మిన్నగా సభను సక్సెస్ చేయించిన ఘనత హరీష్ రావుకే దక్కుతుందని అన్నారు. రేయింబవళ్లు నాయకులందరితో మాట్లాడుతూ సభ గురించి వారిలో ఉత్సాహం, చైతన్యం నింపి ప్రధాన భూమిక వహించారని ఎంపీ నామ కొనియాడారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులను, మంత్రులను, ఎమ్మెల్యేలను నిద్ర పోనివ్వకుండా సభ విజయవంతానికి అహర్నిశలు శ్రమించారని అన్నారు. ఆయన చేసిన అవిరళ కృషి, పట్టుదల, శ్రమ ఫలితంగానే యావత్ దేశం అబ్బురపడేలా సభ సక్సెస్ చేసుకోగలిగామని ఎంపీ నామ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో భవిష్యత్ లో పార్టీ నుంచి ఏ పిలుపు వచ్చినా ఇదే స్ఫూర్తితో పని చేస్తామని ఎంపీ నామ స్పష్టం చేశారు. కేసీఆర్ పిలుపుతో ఊరూవాడా కదలి, సభకు లక్షలాదిగా తరలివచ్చిన సామాన్య కార్యకర్తలకు, ప్రజలకు, పార్టీ నాయకత్వానికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని నామ పేర్కొన్నారు.

# ఖమ్మం సీపీగా సురేష్ కుమార్

**(మొదటి పేజీ తరువాయి)**
జరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో 50 మంది ఐపీఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. కరీంనగర్, రామగుండం సీపీలతోపాటు నల్గొండ, సిరిసిల్ల, వనపర్తి, మహబూబ్‌నగర్ ఎస్పీలు ఉన్నారు. ఇక రామగుండం సీపీగా సుబ్బారాయుడు బదిలీ అయ్యారు. మల్కాజిగిరి డీసీపీగా జానకి దరావత్, ఖమ్మం సీపీగా సురేశ్, జగిత్యాల ఎస్పీగా భాస్కర్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా రాజీవ్ రతన్ బదిలీ అయ్యారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ గా పనిచేసిన విష్ణు ఎస్.వారియర్ బదిలీ అయ్యారు. ఆయనకు ఇంకా పోస్టింగ్ కేటాయించలేదు. విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ లోని సీపీ పోస్టు కేటాయిస్తున్నట్లు తెలిసింది. విష్ణు ఎస్.వారియర్ చాలా రోజుల పాటు ఖమ్మంలో పనిచేశారు. ఎలాంటి మచ్చలేని అధికారిగా ప్రజల మన్నన్నలను పొందారు. ఖమ్మంలో పోలీస్ శాఖలో అనేక మార్పులు తీసుకొచ్చారు. పోలీసులకు అండగా నిలిచారు. బెస్ట్ ఆఫీసర్ గా మంచి గుర్తింపు పొందారు.

### ఖమ్మం అడిషనల్ ఎస్పీగా పనిచేసిన సురేష్ కుమార్

ఖమ్మం సీపీగా బదిలీపై వస్తున్న కొల్లు సురేష్ కుమార్ గతంలో ఖమ్మం డీఎస్పీగా పనిచేశారు. సుమారు రెండున్నరేళ్లపాటు ఆయన డీఎస్పీగా పనిచేసి, ఆ తరువాత అడిషనల్ ఎస్పీగా పనిచేశారు. ఆయన పనిచేసిన సమయంలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తరువాత బదిలీపై వెళ్లారు. ట్రాఫిక్ లో కూడా కొన్ని మార్పులు చేసే విషయంలో ఆయన సలహాలను పాటించినట్లు తెలుస్తోంది. అలాగే ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేశారు. సురేష్ కుమార్ సూర్యపేట జిల్లా నివాసి. ఖమ్మం జిల్లాలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజలతో సంబంధాలు ఉన్నాయి. నిజాయితీగా విధులు నిర్వహిస్తుంటారు. అందర్ని కలుపుకుని పోయే మనస్తత్వం ఉన్న వ్యక్తి.

### ఖమ్మం సీపీగా కొల్లు సురేష్ కుమార్

2016 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన కొల్లు సురేష్ కుమార్ ఖమ్మం సీపీగా బదిలీ అయ్యారు. 2010 లో డీఎస్పీగా గ్రూప్-I లో ఎంపికైన ఈయన గతంలో గూడూరు, మామూనూరు, ఖమ్మం డీఎస్పీ గా, ఖమ్మం రూరల్ ఏసీపీ గా పనిచేశారు. 2017 లో అడిషనల్ డీసీపీగా పదోన్నతి పొంది ఖమ్మంలో పనిచేశారు. అనంతరం భూపాలపల్లి, ములుగు ఓఎస్డీగా, జగిత్యాల అడిషనల్ ఎస్పీగా పని చేశారు. 2021 డిసెంబర్ నుండి కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్ పీ గా ఉంటూ బదిలీపై ఖమ్మం సీపీ. గా వచ్చారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ సేవలకు గాను డీజీపీ ప్రశంసలు పొందారు. అలాగే ఖమ్మంలో డీఎస్పీగా, ఏసీపీగా, అడిషనల్ డీసీపీ గా పని చేసిన సమయంలో కొల్లు సురేష్ కుమార్ అద్భుతంగా పనిచేశారు. ట్రాఫిక్ లో కొన్ని మార్పులు తీసుకొచ్చారు. పోలిసింగ్ లో ప్రజలతో పోలీసులు ఎలా మెలగాలనే విధానాన్ని, ఆనాడే ఫ్రెండ్లీ పోలిసింగ్ ను అమలు చేసి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. బెస్ట్ ఆఫీసర్ గా నిలిచారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే

# మధిర పట్టణ అభివృద్ధి

- మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.30 కోట్లు కేటాయించిన కేసీఆర్ కి ప్రజలంతా మద్దతుగా నిలవాలి
- ప్రజలందరి సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టాలని గుడ్ మార్నింగ్ మధిర చేపట్టాం.
- మధిర పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రగతి పథంలో నిలుపుతాం
- ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ట్యాంక్ బండ్ సహా 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, సెంట్రల్ డివైడర్ లైటింగ్ తో పాటుగా పట్టణ సుందరికరణ చేశాం
- ఎన్నికల సమయంలో వచ్చి మాయ మాటలు చెప్పే వారికి తగిన గుణపాఠం చెప్పి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించండి
- మధిర పట్టణంలో జరిగిన గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



**(మధిర/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో నే మధిర పట్టణ అభివృద్ధి జరిగిందని జడ్పీ చైర్మన్,



బీ.ఆర్.ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. బుధవారం మధిర పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అందులో భాగంగా 1,2,8,19 వ వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ మొండితోక లత వార్డు కౌన్సిలర్ల తో కలసి మార్నింగ్ వాక్ చేస్తూ వార్డులు మొత్తం కలియ తిరిగారు. ఆయా వార్డుల్లో ఉన్న సమస్యల పరిష్కారం తో పాటుగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజల తో చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపల్ అభివృద్ధి కోసం రూ. 30 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రజలంతా మద్దతుగా ఉండాలని కోరారు ప్రజలందరి సహకారంతో మధిర పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఇప్పటికే ప్రజలకు ఉపయోగపడే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం సహా ట్యాంక్ బండ్, 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. పట్టణంలో పలు చోట్ల పార్కులు ఏర్పాటు చేసుకున్నామని సెంట్రల్ డివైడర్ తో పాటుగా లైటింగ్ సహా అంబేద్కర్ సెంటర్ ను సుందరికరణ చేశామని గుర్తు చేశారు పట్టణంలో ఉన్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ ను కూడా సుందరికరణ తో తీర్చిదిద్దామని తెలిపారు ఎన్నికల సమయం రాగానే వచ్చి మాయ మాటలు చెప్పే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి కేసీఆర్ కి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇంత పెద్ద ఎత్తున నిధుల మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కి, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి, పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.







# గట్టుసింగారంలో పెండ్లింట విషాదం..

## బీఆర్ఎస్ పార్టీ నేతకు మాతృవియోగం

**(కూసుమంచి-విజయంన్యూస్):** కూసుమంచి మండలంలోని గట్టుసింగారం గ్రామంలో పెండ్లింట విషాదం నెలకొంది. తెల్లవారితే ఇంట్లో పెళ్లి జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ ఇంటి పెద్ద గుండెపోటుతో చనిపోయారు. దీంతో అర్థాంతరంగా వివాహవేడుకకు బ్రేక్ పడింది. కుటుంబమంతా విషాదంలో మునిగిపోయారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే గట్టుసింగారం గ్రామ శాఖ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నెల్లూరి వీరభద్రం తన పెద్ద కుమారిడి వివాహ వేడుక సంబరాలు జరుగుతున్నాయి. బుధవారం వరుడ్ని పెళ్లికొడుకును చేశారు. అందుకు గాను ఇంటి వద్ద పెద్ద సంబురం చేశారు. వందలాధి మంది బందువులు, స్నేహి ఓతులు, పార్టీ నాయకులు వచ్చి ఆశీర్వదించారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డితో పాటు ప్రజా ప్రతినిధులు హాజరై వరుడ్ని, నెల్లూరి వీరభద్రం కుటుం బాన్ని ఆశీర్వదించారు. ఇక సాయంత్రం సమయంలో వివాహమహోత్సవం కోసం వదువు స్వగ్రామానికి వెళ్లాల్సి ఉంది.

భోజనాల అనంతరం అందరుఇండ్లకు వెళ్లిపోయి, వరుడు బయలుదేరే సమయంలో వరుడి నాయనమ్మ ఉన్నట్లుండి గుండెపోటుతో కిందపడిపోయింది. హాటా హుటిన ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికి ఫలితం లేకపోయింది. ఆయన చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబంలో పెళ్లింట విషాదం నెలకొంది..


విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.



విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న విజయం దిన పత్రికలో పనిచేసేందుకు మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి. యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్. అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్, ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం నేలకొండపల్లి, రఘునాధపాలెం, కొణిజర్ల, మధిర, చింతకాని, బోనకల్, ముదిగొండ, ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.



కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

# మండలంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా విస్తృత పర్యటన

**అశ్వాపురం, జనవరి 25, (విజయం న్యూస్):** మండలంలో బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, అనారోగ్య, ప్రమాద బాధితులను పరామర్శించారు. తొలిత ఆయన గొల్లగూడెం గ్రామ పంచాయతీ లోని అడ్డరోడ్డు, సీతారాంపురం,నెల్లిపాక, రామచంద్రపురం, మల్లెలమడుగు, మొండికుంట గ్రామాలలో సుమారు 70 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించనున్న 14 సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం మల్లెమడుగు, రామచంద్రపురం గ్రామాలకు చెందిన గోగ్గిళ్ళ గోవర్ధన చారి, వాంకుడోత్ చిన్న బద్రు లను వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా మాట్లాడుతూ తెలంగాణ సర్కార్ హయాంలో పల్లెలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని అన్నారు. గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేయడం హర్షనీయమని ఆయన కొనియాడారు. రానున్న ఏడాది కాల వ్యవధిలో గ్రామాల రూప రేఖలు మారుతాయని, తెలంగాణ సర్కార్‌లో అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో ముందుకు పోతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తున్నదని, రైతు బీమా, రైతు బంధు పథకాలతో రైతులను ఆదుకుంటుందని అన్నారు. గ్రామాభివృద్ధికి భారీగా నిధులు వెచ్చిస్తున్నదని తెలిపారు. దళితులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది అని అన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలతో రాష్ట్రం పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలవడం సీఎం కేసీఆర్ ప్రభుత్వ గొప్పతనం అని ఆయన కొనియాడారు.ఏజెన్సీ ప్రాంత సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని, ప్రత్యేకంగా పినపాక నియోజకవర్గం ఏజెన్సీ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ 100 కోట్లు ఇచ్చారని ఆయన అన్నారు. నియోజవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. ప్రణాళిక బద్ధంగా సిసి రోడ్లు రహదారులు, మంజూరు చేసి వాటిని పూర్తి చేసేలా చూస్తున్నామన్నారు. పట్టణాలతో సమానంగా పల్లెల అభివృద్ధి చెందుతున్నాయని కితాభిచ్చారు. ప్రజలకు కావలసిన సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సమస్యలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సూదిరెడ్డి, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, మొండి కుంట సర్పంచ్ మద్రి మల్లారెడ్డి, జాలే రామకృష్ణారెడ్డి, కందుల కృష్ణార్జునరావు, గజ్జల లక్ష్మారెడ్డి, సూది రెడ్డి గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

- **తహసిల్దార్ భగవాన్ రెడ్డి, గ్రామపంచాయతీ ఈవో మహేష్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన**

**బూర్గంపహాడ్, జనవరి 25(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ




కార్యక్రమంలో బూర్గంపాడు మండల తాసిల్దార్ భగవాన్ రెడ్డి సారపాక గ్రామపంచాయతీ ఈవో మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు, సిబ్బంది ఉన్నత అధికారుల తో కలిసి ప్రదర్శన నిర్వహించినారు. ఈ సందర్భంగా తహసిల్దార్ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు వారందరికీ ఓటు హక్కు కల్పించడం జరిగింది అని అన్నారు అదే విధంగా ఓటు ద్వారా తాను పోటీ చేసే తత్వం,పరిపాలన చేసే సర్వాధికారం ఉంటుందని తెలిపారు. దేశ చరిత్రను మార్చే శక్తి మీ యొక్క ఓటుకు మాత్రమే ఉంటుందని అటువంటి ఓటు హక్కును సారా ప్యాకెట్ కొరకు దుర్వినియోగ పరచకుండా ప్రతి ఒక్కరు దేశ ప్రగతికి వినియోగించు



కోవాలని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో బూర్గంపాడు పోలీస్ అదనపు ఎస్సై రమణారెడ్డి, వావ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రమ్య ,రోజా, అంగన్వాడీ సిబ్బంది, వివిధ రంగాల అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించనున్న భట్టి విక్రమార్క మల్లు

- **రేపు ఉదయం ఏడు గంటలకు ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామంలో ప్రారంభం**
- **ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలను కలవనున్న భట్టి**

**(ఎర్రుపాలెం/ఖమ్మం-విజయంన్యూస్):** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగింపును కొనసాగిస్తూ ఏఐసీసీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం మామునూర్ గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు గురువారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభించనున్నారు. ఉదయం 7గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు గ్రామంలో ప్రతి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ భావజాలాన్ని, ఆలోచనలను, భారత్ జోడో సందేశాన్ని ప్రజలకు వివరిస్తారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ అధ్యక్షులు వివిధ శాఖల అధ్యక్షులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.





# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**అశ్వాపురం, జనవరి 25(విజయం న్యూస్):** ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. బుధవారం మండల పర్యటనకు వచ్చిన ఆయన మల్లెలమడుగు గ్రామపంచాయతీ లోని అంబేద్కర్ కూడలిలో జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించు కొని తాసిల్దార్ సురేష్ కుమార్ ఏర్పాటు చేసిన ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రజా ప్రతినిధులు, అధికారులు,ఓటర్లతో కలిసి ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో,దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతా మని,మతం,జాతి,కులం,వర్గం, భాష,ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

# రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వాలి

**అశ్వాపురం,విజయం న్యూస్, జనవరి 25:** అశ్వాపురం మండల వ్యాప్తంగా రైతుల మోటార్లకు సప్లై అవుతున్న త్రీ ఫేస్ కరెంట్ సమయవేళలను పెంచాలని కోరుతూ నెల్లిపాక పిఎసిఎస్ డైరెక్టర్లు కాసరబాద సందీప్,మంద్రు రామకృష్ణ ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావుకు బుధవారం వినతిపత్రం సమర్పించారు.రైతులు యాసంగి నాట్లు వేస్తున్నందున ప్రస్తుతం ప్రభుత్వం సప్లై



చేస్తున్న పగటిపూట ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల కరెంట్ సరిపోవడం లేదని, మరి కొన్ని గంటలు కరెంట్ సప్లై సమయాన్ని పెంచాలని కోరుతూ 8 మంది నెల్లిపాక పిఎసిఎస్ డైరెక్టర్ల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని మండల పర్యటనకు వచ్చిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు అందజేశారు.వారి వినతికి సానుకూలంగా స్పందించి రేగా త్రీఫేస్ కరెంట్ సప్లై సమయ వేళలను పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అద్యక్షులు కోడి అమరేందర్,నాయకులు మామిడి శ్రీనివాస్, పద్దం నాగ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మందడి ఇజ్రాయిల్‌ను పరామర్శించిన "కాంగ్రెస్ నాయకులు"

**తిరుమలాయపాలెం, జనవరి 25 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయెల్‌ని పరామర్శించి ఆరోగ్యంపట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజాక్షేత్రంలో వచ్చి ప్రజా సమస్యలపై పోరాటం




కొనసాగించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాజా సత్యనారాయణ, ఆర్మీ రవి, వేల్పుల లింగయ్య,మందుల నాగరాజు, ఐ న్యూస్ పాలేరు నియోజకవర్గ రిపోర్టర్,దొంతగాని ఉపేందర్, గోపాజు రవి, కొంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో విద్యార్థులుకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు

**బూర్గంపహాడ్, జనవరి 25(విజయం న్యూస్):** రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో దిశాయ్ ఇన్స్టిట్యూట్ సమన్వయంతో టీఎస్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్‌లో కెరీర్ గైడెన్స్ కోసం ఆర్‌సి ఇన్‌భద్ర బృందం ఆన్‌లైన్ పరీక్షను నిర్వహించడం జరిగింది. మొత్తం 168 మంది విద్యార్థులు పరీక్షకు ప్రయత్నించారు.ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ అధ్యక్షులు టి. యస్ భాస్కర్ రావు,రోటరీ క్లబ్ కార్యదర్శి డా టి. విజయ్ కుమార్,యన్.సత్యనారాయణ,టీఎస్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, సాయి రామ్, గిరీష్, ఖాధర్,బాషా,యం. శ్రీనివాస్ , సుధాకర్ రెడ్డి, మురళి, దీలిప్, మహేష్ రెడ్డి , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్‌లో దుకాణాల తనిఖీ

**ఏన్కూరు, జనవరి 25 (విజయం న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆపరేషన్ స్మైల్ -9 లో భాగంగా ఏన్కూర్ లోని పలు దుకాణాలను అధికారులు



తనిఖీ చేశారు. వేంసూరు ఎస్సై సురేష్, సత్తుపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఏసు పాదం, మరో అధికారి అన్నపూర్ణ లతో కూడిన కల్లూరు బృందం ఈ దుకాణాలను తనిఖీ చేశారు. 18 సంవత్సరాల వయసులో ఉన్న వారిని పనుల్లో పెట్టుకోరాదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే దుకాణాల యజమానులపై చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం బాల కార్మికులను పనుల్లో పెట్టుకోరాదని, పాఠశాలల్లో చేర్పించా లన్నారు.

## నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవాలి: కొవ్వూరి

**ఏన్కూర్, జనవరి 25 (విజయం న్యూస్):** యువ ఓటర్లు రాబోయే ఎన్నికల్లో నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో కొత్తగా నమోదైన ఓటర్లను సన్మానించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సమాజంలో పెరుగుతున్న అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలన్నారు.



ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సిహెచ్ రాందాస్, సిహెచ్ నరసింహారావు, సతీష్, శ్రీనివాస్ రావు, మహేష్, సాయి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి, వేంసూరు, కల్లూరు మండల కేంద్రాల్లో షాదీ ఖానాల నిర్మాణానికి 3 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు

- **కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య**

**సత్తుపల్లి, జనవరి 25 (విజయం న్యూస్):** ముస్లిం సోదరుల కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి తమ సిఫారసు మేరకు విజ్ఞప్తి చేయగా చిరకాల వాంఛ సత్తుపల్లి, వేంసూరు, కల్లూరు మండల కేంద్రాల్లో షాదీ ఖనాల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ 3 కొట్ల 50 లక్షలు మంజూరు చేయడం పట్ల సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. మైనార్టీలు శుభకార్యాలు జరుపుకోవడానికి వీలుగా సత్తుపల్లి పట్టణంలో 2 కోట్ల రూపాయలతో, వేంసూరు మండల కేంద్రంలో 75 లక్షల రూపాయలతో, కల్లూరు మండల కేంద్రంలో 75 లక్షల రూపాయలతో షాదీ ఖనాలను నిర్మించాలని ప్రతిపాదనలను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి మైనారిటీ సోదరుల కోరిక మేరకు విజ్ఞప్తి చేయగా రూ 3 కోట్ల 50 లక్షలు రూపాయలు షాదీ ఖానాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తు రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అభ్యుదయానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు.



## అజ్మీర్ దర్గాలో ఎమ్మెల్యే సండ్ర..

**సత్తుపల్లి, జనవరి 25 విజయం న్యూస్):** అజ్మీర్ దర్గాలో ఉర్సు సందర్భంగా ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్పించే 'చాదర్' ను ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు ఈ ఏడాది కూడా సమర్పించారు. ఈరోజు ప్రగతి భవన్ లో ముస్లిం మతపెద్దల సమక్షంలో దైవ ప్రార్థనలు జరిపిన అనంతరం చాదర్ ను ఆజ్మీర్ దర్గాలో సమర్పించేందుకు సీఎం వక్ఫ్ బోర్డు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలతో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు పాల్గొని అజ్మీరా దర్గాలో చాదర్ ను సమర్పించారు. అనంతరం ప్రార్థనలలో పాల్గొని అల్లాను ప్రార్థించారు. అజ్మీర్ ఉత్సవాలు గొప్పగా జరగాలని, అందరికీ శుభం కలగాలని ఎమ్మెల్యే సండ్ర ఆకాంక్షించారు.







### పేదలకు, సమాజానికి నిస్వార్థంగా

## సేవ చేసేవాళ్లను కొలుస్తాం

- **మనిషి వచ్చేప్పుడు ఏమి తీసుకురాడు, పోయేటప్పుడు కూడా వెంట తీసుకుపోయేదేమీ ఉండదు**
- **మనం ఉన్నప్పుడు సంపాందించిన కీర్తిప్రతిష్టలు కలకాలం వర్ధిల్లుతాయి**
- **పేదలకు, సమాజానికి విస్తృత సేవలందిస్తున్న రవిచంద్ర మరిన్ని ఉన్నత పదవులు చేపడ్తరు**
- **గాయత్రి రవిని ఆశీర్వదించిన బ్రహ్మర్షి శ్రీగురువానంద స్వామి**



**(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్):** బ్రహ్మరుషి శ్రీ గురువా నంద స్వామిజీ బుధవారం ఎంపీ రవిచంద్ర నివాసాన్ని సందర్శించి భక్తగణా నికి ఉపదేశమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కమలాకర్, రవిచంద్ర, ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, లోకసభ సభ్యులు బీ.బీ.పాటిల్, ఎమ్మెల్సీ రాజు, మాజీ మేయర్ రాంమోహన్, పలువురు భక్తులు స్వామిజీ ఆశీస్సులు అందుకున్నారు. జై గురుదేవ్ జై గురుదేవ్ అనే నినాదాలు మిన్నంటాయి. పేదలకు, సమాజానికి నిస్వార్థంగా సేవ చేసే వారిని దేవుడిగా లేదా దేవునికి సన్నిహిత మిత్రుడిగా ప్రజలు కొలుస్తారని బ్రహ్మర్షి శ్రీగురువానంద స్వామిజీ చెప్పారు.మనిషి తాను వచ్చేప్పుడు ఏమి తీసుకురాడని, తిరిగి వెళ్లేటప్పుడు కూడా వెంట తీసుకుపోయేదేమీ ఉండదని సెలవిచ్చారు. మనిషి ఎప్పుడు కూడా ఇతరుల మంచిని కోరుతూ,మేలును ఆకాంక్షిస్తూ సమాజానికి తోచిన సహాయం చేస్తూ సన్మార్గంలో ముందుకు సాగాలని స్వామీజీ హితవు పలికారు.మనం ఉన్నప్పుడు సంపాందించిన కీర్తిప్రతిష్టలు కలకాలం వర్థిల్లుతాయని స్వామీజీ ఉపదేశమిచ్చారు. తన ప్రియమైన కొడుకు రవిచంద్ర పేదలు, సమాజానికి విస్తృత సేవలందిస్తున్నారని,మరిన్ని ఉన్నత పదవులు పొందుతారని ఆశీర్వదించారు.

**జులై 2న హైదరాబాద్‌లో మహోత్సవాలు జరుపుతామని: ఎంపీ రవిచంద్ర**

జులై 2న గురుపూర్ణిమ సందర్భంగా హైదరాబాద్ నగరంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర చెప్పారు. మంత్రి గంగుల కమలాకర్,ఎంపీ రవిచంద్ర,ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,లోకసభ సభ్యులు బీ.బీ.పాటిల్, ఎమ్మెల్సీ సుంకరి రాజు (శంభీపూర్ రాజు), హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రాంమోహన్, మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్తలు రవీందర్ రెడ్డి,సదా విజయ్ కుమార్,పౌరసరఫరాల సంస్థ మాజీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,వ్యాపారవేత్త మరికల్ పోత సుధీర్ కుమార్,సమంత దంపతులు, తదితర భక్తులు స్వామిజీని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు.అలాగే, స్వామీజీ తన భక్తులు గోపాల్ అగర్వాల్, సతీష్ అగర్వాల్,గోవింద్ అగర్వాల్, వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. స్వామీజీ సుమారు 4 గంటల పాటు రవిచంద్ర నివాసం గడిపి భక్తులకు ఆశీస్సులు,కానుకలిచ్చారు. అంతకు ముందు తన నివాసానికి విచ్చేసిన స్వామీజీకి రవిచంద్ర కుటుంబ సభ్యులు పూలుజల్లుతూ ఘన స్వాగతం పలికారు.




## కల్లు గీత కార్మికులు రోడ్డెక్కి ఆందోళన..

**సత్తుపల్లి, జనవరి 25 (విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామ పరిధిలోని ఫుడ్ పార్క్ సమీపం లో సుమారు 100 కు పైగా తాటి చెట్లను రోడ్ ల నిమిత్తం నరికి వేసారంటు కళ్ళు గీత కార్మికులు గౌడ సేన ఆధ్వర్యం లో ఫుడ్ పార్క్ ప్రధాన గేట్ ఎదురుగా ఆందోళన చేపట్టారు. 50 ఏళు ్లగా తాటి కళ్ళు పై ఆధారపడి జీవించే తాము ఇప్పుడు ఫుడ్ పార్క్ కు సంభందించిన కాంట్రాక్టర్లు తాటి చెట్లను తొలగించటం తో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది అని వాపోయారు. వేసవి సమీపిస్తున్న తరుణం లో తాటి కళ్ళు కు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని తాటి కళ్లను విక్రయించి తమ పిల్లలను చదివిస్తూ కుటుంబాన్ని పోసిస్తున్నమని ఇప్పుడు చెట్లను తొలగిస్తే ఎలా బ్రతకాలంటూ గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఈ విషయం పై దృష్టి సారించి తమను ఆదుకోవాలని కోరుకున్నారు. కార్యక్రమంలో చిట్టిమాది భూసియ్యా, మోధుగుముడి శ్రీను, బాలకృష్ణ, పర్సా రమేష్, చంద్రం, సర్పంచ్ జయేంద్ర తదితరులు పాల్గొన్నారు



## భారీగా గంజాయి పట్టివేత

- మినీ వ్యానులో తరలిస్తున్న సుమారు 2. 5 క్వింటాళ్ల గంజాయిని స్వాధీనం చేసుకున్న ఎస్సై సంతోష్



**బూర్గంపహాడ్, జనవరి 25(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పాడు మండలంలో బుధవారం మధ్యాహ్నం బూర్గంపాడు పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు చత్తీస్ ఘఢ్ రాష్ట్రం నుంచి గంజాయిని తరలిస్తున్నారని సమాచారం అందుకున్న బూర్గంపాడు ఎస్సై సంతోష్ తమ సిబ్బందితో దాడి చేసి మినీ వ్యానులో తరలిస్తున్న సుమారు 2. 5 క్వింటాళ్ల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వ్యాన్ డ్రైవర్, క్లీనర్ లను అదుపులోకి తీసుకున్నారు. ఆర్ఐ అక్బర్ సమక్షంలో పంచనామా నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంతోష్ తెలిపారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**ఏన్కూరు, జనవరి 25 (విజయం న్యూస్):** మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠ శాలల్లో, కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రార్ధన సమయంలో ప్రతిజ్ఞ చేశారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రజాస్వామ్య బలోపేతానికి, యువ తను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడు



తుందన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, హై స్కూల్ హెచ్ఎం శైల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# దేశ భవిష్యత్ ఓటర్ల చేతిలో ఉంది

- ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, జనవరి 25(విజయంన్యూస్):** భారత దేశ భవిష్యత్తు ఓటర్ల చేతిలో ఉంటుందని, దీనిని అందరు గుర్తుంచుకొని ఎన్నికల్లో తప్పని సరిగా ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేసుకొని, ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించుకుంటుందని అన్నారు. 2011 నుండి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. జిల్లాలో ఇటీవలే ఓటరు జాబితా సవరణ పూర్తి చేసి, 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు అందించామని, రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు ఉండే నేపథ్యంలో మరోసారి సైతం ఓటరు జాబితా సవరణ చేపట్టి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం రూపొందించిన పాట మనమంతా చూసామని, భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఓటరుగా మనమంతా బాధ్యతగా వ్యవహరించాలని, ఓటు హక్కు వినియోగించు కోవటంలో గర్వపడాలని కలెక్టర్ పేర్కొన్నారు.
నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే స్లోగన్ తో నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, ఈ సందర్భంగా ఓటు హక్కు వినియోగం ఆవశ్యకత పట్ల వివరించి ఓటు వేయడం అనేది మన బాధ్యత అని తెలియజేశారు. ఓటరు దినోత్సవం వేడుకలో అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ కలెక్టర్ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన ఓటర్లకు ఓటర్ ఐ.డి. ఎపిక్స్ కార్డులు అందించారు. జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు సక్రమ మార్గంలో భారతదేశ భవిష్యత్తు దృష్ట్యా ఉపయోగించాలని సూచిస్తూ ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని కలెక్టర్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా నోడల్ అధికారి కె. శ్రీరామ్ జిల్లా అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ సంఘర్షణ సభలో ప్రవేశపెట్టిన డిక్లరేషన్

**మణుగూరు జనవరి 25(విజయం న్యూస్):** మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మణుగూరు మండల అధ్యక్షులు గురిజాల గోపీ అధ్యక్షతన మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో గురిజాల గోపి మాట్లాడుతూ వరంగల్ లో జరిగిన రాహుల్ గాంధీ సంఘర్షణ సభలో ప్రవేశపెట్టిన వరంగల్ డిక్లరేషన్ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మరైతు భరోసా కిందభూమి ఉన్న రైతుకి, భూమిలేని కౌలు రైతులకి ఎకరానికి 15వేల పంట పెట్టుబడి, వరి కి 2500, మొక్కజొన్నకి 2200, మిర్చి కి 15000మద్దతు ధర, అన్ని పంటలకు మద్దతు ధర మేనిఫెస్టో లో ఉందని, సొంత ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు, పోడు రైతులకు యాజమాన్యపు హక్కు, క్రయవిక్రాయాలు కల్పించడం. నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామంలోగడపగడపకి వెళ్లి ప్రజలకు, రైతులకు, వివరించాలని కోరారు.కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రకి సంఘీభావంగా టి పి సి సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి త్వరలో చేపట్టబోయే హత్ సె హత్ జోడో యాత్ర ని మండలంలోని



కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలనికోరారు.ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు పొలమరి రాజు, ముక్కెర లక్ష్మణ్, బూర్గుల కిరణ్ మోహన్, కంప రవి, షరీఫ్, నూరుద్దీన్, కిషన్ నాయక్, పులిపాటి పాపారావు, సత్తి(డెవిల్ ), వంశీ, వంశీకృష్ణ, జనగాం సత్యనారాయణ, మామిడి శెట్టి నాగేష్, మాధవరెడ్డి, కార్యకర్తలు, నాయకులుపాల్గొన్నారు.

## కంటి వెలుగు రెండో విడత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన "ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్"

**తిరుమలాయపాలెం, జనవరి 25 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం పరిధిలోని బచ్చోడు గ్రామపంచాయతీలో పి హెచ్ సి సుబ్లేడు వైద్య శాఖ ఆధ్వర్యంలో రెండోవ విడత కంటి వెలుగు శిబిరా కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ కంటి వెలుగు వైద్య శిభిర కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ మార్కుల గ్రామాల్లో ఉచితంగా వైద్య శిబిరాల ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించీ అర్హులైన వారికి వైద్య చికిత్స, కళ్లద్దాలు తదితర సమాగ్రీలు ఇవ్వడం జరుగు తుందని, స్థానిక ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు కంటి వెలుగు కార్యక్రమాలపై గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతం




చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం మన మండలంలో నూరుశాతం విజయవంతం కావాలని, ఈ వైద్య శిబిరంలో ప్రజలందరూ పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, శిబిర కేంద్రంలో సౌకర్యాలు, సదుపాయాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్నీ విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక వైద్య అధికారులను సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్,పిహెచ్ సీ సుబ్లేడు వైద్యాధికారి వసుంధర, స్థానిక సర్పంచ్ రామాసహాయం హరిత రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**ఖమ్మం:** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో గురువారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్, ఖమ్మం, వైరా, మధిర, పెనుబల్లి మండలాల్లో జరిగే వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని పేర్కొన్నారు. కావున నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఆటోయూనియన్ ఎన్నిక ఏకగ్రీవం

**చంద్రుగొండ, జనవరి25(విజయం న్యూస్):** జూలూరుపాడు – చంద్రుగొండ అడ్డ ఆటోయూనియన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. బుధవారం రావిచెట్టు వద్ద ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ సభ్యుల సమావేశంలో మండల కమిటి




అద్యక్షునిగా ఇనుముల పిచ్చయ్య, ఉపాదక్షులు ఎస్కె అన్వరుస్సేన్, ప్రధాన కార్యదర్శి రెడ్డిపోగు రవి, ఆర్గనైజర్ ఎస్ ఆసిప్, కోశాధికారి కాకాటి జగన్నాధం, సహాయ కార్యదర్శిగా కోంద్రు రాజు, బోడా జగదీష్, సలహదారులుడా నెక్కడపు రామారావు, కిలారి వెంకటేవ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్ సభ్యులు, సీనియర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం....

**చంద్రుగొండ, జనవరి25(విజయం న్యూస్):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కలిగి ఉండటం. అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని తహసీల్దార్ వర్సా రవికుమార్ అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురష్కరించుకొని మండల రెవెన్యూ కార్యలయ ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.




అధికారులు, ఓటర్ల చేత తహసీల్దార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 18 ఏండ్లు నిండిన యువతి, యువకులు కచ్చితంగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో మనకు నచ్చిన వ్యక్తిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకునే హక్కు ఒక్క ఓటుతోనే ఉంటుందన్నారు. ఓటుకు విలువ లెక్కకట్టలేమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎల్ ప్రసన్న, ఆర్ఎస్ఐ ముత్తయ్య,కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





### పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకే

# బస్తీ దవాఖానాలు

### 60వ డివిజన్‌లో బస్తీదావాఖాను ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ, మేయర్, కలెక్టర్, కమీషనర్

**ఖమ్మం, జనవరి 25(విజయంన్యూస్):** పేదలకు నాణ్యమైన వైద్యంను మరింత చేరువ చేసేందుకే ప్రభుత్వం బస్తీ దవాఖానలను ఏర్పాటు చేస్తున్నట్లు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం నగరం 60వ డివిజన్ రామన్నపేట లో రూ.16.40 లక్షలతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తో కలిసి ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, పేద, మద్యతరగతి కుటుంబాలకు వైద్యాన్ని మరింత






చేరువ చేసేందుకు రాష్ట్రప్రభుత్వం బస్తీ దవఖానాలను ఏర్పాటు చేస్తుందని, ప్రజలందరు సద్వినియోగం చేసుకుకోవాలన్నారు. వైద్యం కోసం పేద ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళకుండా బస్తీలలో దవఖానాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బస్తీ దవఖానాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ప్రస్తుతం చిన్న, చిన్న అనారోగ్య సమస్యలకు కూడా పైవేటు ఆసుపత్రులలో వేలాదిరూపాయల ఖర్చుపెట్టుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడవద్దని ఆయన తెలిపారు. పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.

**కామంచికల్‌లో...**

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయాలని పకడ్బందీ కార్యాచరణ చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 55 టీములతో కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు, 100 రోజులపాటు ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. కంటి పరీక్ష తోపాటు కళ్ళాద్దాలను ఉచితంగా అందజేయనున్నట్లు ఆయన అన్నారు.

కామంచికల్ లో 5 రోజులుగా ఏర్పాటు చేసిన శిబిరంలో బుధవారం మధ్యాహ్నాం నాటికి 530 మందికి పరీక్షలు చేసినట్లు, 115 మందికి కళ్ళాద్దాలను ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం భార్యను వేధించిన భర్తపై కేసు నమోదు

**ఏన్కూరు, జనవరి 25 (విజయం న్యూస్):** అదనపు కట్నం కోసం భార్యను వేధించిన భర్త పై కేసు నమోదైన సంఘటన ఇది. ఎస్సై సాయి కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కోదండరాంపురం గ్రామానికి చెందిన ఝాన్సీ అదే గ్రామానికి చెందిన సైదులు అనే వ్యక్తికి గత 20 సంవత్సరాలు క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వివాహానంతరం కొన్ని సంవత్సరాలు బాగానే ఉన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఝాన్సీ భర్త సైదులు మద్యానికి బానిసై తిరుగుతూ అదనపు కట్నం కావాలని భార్యను ఇష్టం వచ్చిన రీతిలో కొట్టటం తిట్టటం చిత్రహింసలకు గురి చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి బాగా మద్యం తాగి ఇంటికి వచ్చి భార్య ఝాన్సీ ని ఇష్టం వచ్చినట్టుగా తిట్టి ఇనుపరాడుతూ తలపై కొట్టగా ,ఝాన్సీ అరుపులు కేకలు వేయడంతో ఇంటి పక్కన వాళ్ళు వచ్చి వెంటనే ఝాన్సీ ని ఆటోలో ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఝాన్సీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సాయి కుమార్ సంఘటన స్థానానికి వెళ్లి విచారించి భర్త సైదులు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.